నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

## నిజామాబాద్
## కామారెడ్డి

గురువారం 23 అక్టోబర్ 2025    5 పేజీలు



నేటి దినపత్రిక సూర్య www.suryaa.com

19వ వసంతంలోకి


# జిల్లాలో వరి ధాన్యం సేకరణ ఏర్పాట్లు భేష్

### - అభినందించిన స్పెషల్ ఆఫీసర్

### - కలెక్టర్ తో కలిసి కొనుగోలు కేంద్రాల పరిశీలన



**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

ఖరీఫ్ సీజన్ లో రైతులు పండించిన వరి ధాన్యం సేకరణ కోసం నిజామాబాద్ జిల్లాలో ప్రణాళికాబద్ధంగా ఏర్పాట్లు చేశారని నిజామాబాద్ ఉమ్మడి జిల్లాకు స్పెషల్ ఆఫీసర్ అయిన రాష్ట్ర గిడ్డంగుల సంస్థ మేనేజింగ్ డైరెక్టర్, సీనియర్ ఐ.ఏ.ఎస్ అధికారిణి లక్ష్మి అభినందించారు. కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి, అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ లతో కలిసి బుధవారం ఆమె ఎడపల్లి మండల కేంద్రంలో ఐ.కె.పీ, సహకార సంఘాల ఆధ్వర్యంలో కొనసాగుతున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించారు. కేంద్రాలలో అందుబాటులో ఉన్న సదుపాయాలను పరిశీలించారు. రైతుల నుండి ఇప్పటివరకు సేకరించిన ధాన్యం నిల్వల వివరాలతో కూడిన రికార్డులను తనిఖీ చేశారు. కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తెచ్చిన రైతులను పలుకరించి, ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని ఆరా తీశారు. తమకు ఎలాం టి ఇబ్బందులు లేవని, నిర్ణీత ప్రమాణాలకు అనుగుణంగా ధాన్యం తెచ్చిన వెంటనే తూకం వేసి, ధాన్యాన్ని మిల్లులకు తరలిస్తున్నారని రైతులు తెలుపడం పట్ల స్పెషల్ ఆఫీసర్ సంతృప్తి వ్యక్తం చేశారు. రాష్ట్రంలోనే మొట్టమొదటగా నిజామాబాద్ జిల్లాలో రైతులకు బిల్లుల చెల్లింపుల కోసం ట్యాబ్ ఎంట్రీలు చేస్తుండడం పట్ల కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డిని అభినంది ంచారు. స్లాట్ బుకింగ్, ఎఫ్.ఏ.క్యూ ప్రమాణాల గురించి రైతులకు విస్తృత స్థాయిలో అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. అన్ని కేంద్రాలలో ప్యాడీ క్లీనర్లు, ధాన్యం ఆరబట్టే యంత్రాలు, మాయిశ్చర్ మీటర్లు, గ్రెయిన్ క్యాలిపర్లు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ధాన్యం సేకరణ ప్రక్రియ సజావుగా జరిగేలా కృషి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి (మిగతా 2లో)



### పోలీస్ అమరవీరుల కుటుంబ సభ్యులను

# పరామర్శించిన పోలీస్ కమిషనర్

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

తెలంగాణ రాష్ట్ర డి.జి.పి ఉత్తర్వుల మేరకు పోలీస్ అమరవీరుల వారోత్సవాల సందర్భంగా పోలీస్ కమిషనరేట్ పరిధిలోని అమరులైన పోలీస్ కుటుంబ సభ్యులను నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య వారి ఇంటికి వెళ్లి వారిని పరామర్శించడం జరిగింది. ఈ సందర్భంగా పోలీస్ సిబ్బంది వారి కుటుంబ సభ్యులను కలిసి అమరుల ఫోటోలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులతో ప్రభుత్వం నుంచి అందిన సహాయ సహకారాల గురించి అడిగి తెలుసుకోవడం జరిగింది. ఇంకా ఏమైనా ప్రభుత్వం నుండి సహాయ సహకారం కావాల్సిన ఇంకా, ఎలాంటి ఇబ్బందులు ఉన్నను తమ దృష్టికి తీసుకురావాలని తెలియజేశారు. అమరులైన పోలీస్ కుటుంబాలకు అధికారులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని



వారి బాగోగులను పర్యవేక్షించాలని తెలిపారు. వారి కుటుంబాలకు ఎల్లవేళలా సహాయ సహకారాలు అందిస్తామని,ఎలాంటి సమస్యలు ఉన్నను నా దృష్టికి తీసుకురావాల్సిందిగా కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో అదనపు డీ.సీ.పీ (అడ్మిన్) బస్వారెడ్డి, నిజామాబాద్ ఏ సి.పి రాజ వెంకటరెడ్డి, ,ఎన్.ఐ.బి ఇన్స్పెక్టర్ శ్రీ వెంకటయ్య, రూరల్ పోలీస్ స్టేషన్ SHO ఆరిఫ్,పోలీస్ అసోసియేషన్ అధ్యక్షులు షకిల్ పాషా, సిబ్బంది పాల్గొన్నారు.

### ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు త్వరగా నిర్మించుకునేల

# లబ్ధిదారులను ప్రోత్సహించాలి

### - ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు భూమి పూజ చేసిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు త్వరగా నిర్మించుకునేల లబ్ధిదారులను ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. బుధవారం తాడ్వాయి మండలం లోని నందివాడ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణానికి భూమి పూజ చేసి త్వరగా ఇంటి నిర్మాణం పనులు పూర్తి చేసుకోవాలని లబ్ధిదారులకు కలెక్టర్ తెలిపారు అదేవిధంగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను లబ్ధిదారులు త్వరగా నిర్మించుకునే విధంగా ఇసుక, మోరం,ఇటుకలకు ఏలాంటి కొరత లేకుండా లబ్ధిదారులకు అందుబాటులో ఉండేలా చూడాలని అధికారులను (మిగతా 2లో)

### కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన

# రాష్ట్ర గిడ్డంగుల మేనేజింగ్ డైరెక్టర్



**సూర్య.బీర్కూర్**

బీర్కూరు మండల కేంద్రంలోని తిమ్మాపూర్ గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నటువంటి కొనుగోలు కేంద్రాన్ని రాష్ట్ర గిడ్డంగుల మేనేజింగ్ డైరెక్టర్ కొర్ర లక్ష్మి సందర్శించారు. ఆమె మాట్లాడుతూ (మిగతా 2లో)

### సిద్దిరామేశ్వర ఆలయాన్ని

# పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతా

### - ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ



**సూర్య- బిక్కనూర్**

మండల కేంద్ర శివారులోని దక్షిణ కాశీగా పిలవబడే శ్రీసిద్ధిరామేశ్వర ఆలయాన్ని పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు తనవంతుగా కృషి చేస్తానని ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ చెప్పారు. బుధవారం సిద్ధరామేశ్వర స్వామి ఆలయ పునర్నిర్మాణ కమిటీ ప్రమాణ స్వీకారంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ సిద్ధరామేశ్వర ఆలయం చాలా మహిమగల దేవాలయమని, ఆలయానికి రాష్ట్రం నుండే కాకుండా వివిధ రాష్ట్రాల నుండి భక్తులు తరలి వస్తారని, సిద్ధిరామేశ్వర ఆలయం తన నియోజకవర్గంలో ఉండడం తన అదృష్టమని, నియోజకవర్గంలో తన హాయంలోనే ఆలయాలు అభి వృద్ధి చెందాయని, రామారెడ్డి మండలంలోని మద్ది కుంట బుగ్గ రామలింగేశ్వర ఆలయం, చుక్కాపూర్ లక్ష్మి నరసింహ స్వామి ఆలయాలను అప్పట్లోనే కోట్లాది రూపాయలు వెచ్చించి అభివృద్ధి చేశానని, సిద్ధిరామేశ్వర ఆలయ సమీపంలో తన హాయంలోనే (మిగతా 2లో)



# జిల్లాలో వరి ధాన్యం సేకరణ ఏర్పాట్లు భేష్

(మొదటి పేజి తరువాయి)

జిల్లాలో కొనుగోలు కేంద్రాల నిర్వహణ తీరు తెన్నుల గురించి స్పెషల్ ఆఫీసర్‌కు వివరించారు. రాష్ట్రంలోని ఇతర ప్రాంతాలతో పోలిస్తే, నిజామాబాద్ జిల్లాలో ముందస్తుగానే ధాన్యం దిగుబడులు వస్తాయని తెలిపారు. దీనిని దృష్టిలో పెట్టుకుని దిగుబడులు చేతికందే సమయానికి కొనుగోలు కేంద్రాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకున్నామని అన్నారు. గత సీజన్ లో 606 కేంద్రాలు ఉండగా, ఈసారి 670 కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని, ఇప్పటికే 400 వరకు కేంద్రాలు నెలకొల్పామని అన్నారు. జిల్లాలో ఐ.కె.పి మహిళా సంఘాలు చురుకుగా ఉన్నందున ఎక్కువ సంఖ్యలో వారికి ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణ బాధ్యతలు అప్పగించామని తెలిపారు. ప్రతి కేంద్రంలో అన్ని సదుపాయాలు ఉండేలా పకడ్బందీ పర్యవేక్షణ జరుపుతున్నామని, ఏ దశలోనూ రైతులు ఇబ్బంది పడకుండా జాగ్రత్తలు తీసుకున్నామని అన్నారు. 17శాతానికి లోబడి తేమ శాతంతో కూడిన ధాన్యం తెచ్చిన వెంటనే తూకం జరిపించి, వెంటదివెంట నిర్దేశిత మిల్లులకు ధాన్యం తరలిస్తున్నారని, మిల్లుల నుండి ఎప్పటికప్పుడు ట్రక్ షీట్లు తెప్పించుకుని ట్యాబ్ ఎంట్రీలు చేయిస్తున్నామని తెలిపారు. కౌలు రైతులు పంట పండించినట్లయితే, నేరుగా వారి ఖాతాలలోనే బిల్లులు జమ అయ్యేలా చర్యలు తీసుకున్నామని అన్నారు. ఇప్పటికే జిల్లాలోని రైతుల ఖాతాలలో డబ్బులు జమ కావడం ప్రారంభం అయ్యిందని, పలు సాంకేతిక ఇబ్బందులు ఎదురవుతున్నందున వాటిని అధిగమించిన మీదట ఈ ప్రక్రియ మరింత వేగవంతం అవుతుందని తెలిపారు. వీరి వెంట డీఆర్డీఓ సాయాగౌడ్, డీ.ఎస్.ఓ అరవింద్ రెడ్డి, డీ.సీ.ఓ శ్రీనివాస్ రావు, మార్కెటింగ్ శాఖ ఏ.డీ గంగవ్వ, స్థానిక అధికారులు, కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు ఉన్నారు.

## మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను సందర్శించిన కలెక్టర్

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**



ఆర్మూర్ డివిజన్ లో రైతుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి బుధవారం సందర్శించారు. జక్రాన్పల్లి మండలం మునిపల్లి, ఆర్మూర్ మండలం పిప్రి గ్రామాలలో కొనసాగుతున్న కేంద్రాలను పరిశీలించారు. రైతుల నుండి సేకరించిన మొక్కజొన్న పంట నాణ్యతను తనిఖీ చేశారు. కేంద్రాల వద్ద ఆరబెట్టిన మొక్కజొన్న నిల్వలను పరిశీలించి, రైతులతో మాట్లాడారు. కనీస మద్దతు ధర అందించేందుకు వీలుగా ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. తేమ 14 శాతానికి లోబడి ఉండేలా ఆరబెట్టి, శుభ్రపర్చిన మొక్కజొన్న పంటను కేంద్రాలకు తెచ్చి పూర్తి స్థాయిలో మద్దతు ధర పొందాలని సూచించారు. కాగా, కొనుగోలు కేంద్రాలలో రైతులకు తగిన సదుపాయాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, రైతులు తెచ్చిన పంట నాణ్యతా ప్రమాణాలకు లోబడి ఉంటే వెంటనే తూకం జరిపించి, ట్యాబ్ ఎంట్రీ చేయాలని కేంద్రాల నిర్వాహకులను ఆదేశించారు. రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా మొక్కజొన్న కొనుగోలు ప్రక్రియ సాఫీగా జరిగేలా కృషి చేయాలని అన్నారు. కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్, జిల్లా సహకార అధికారి శ్రీనివాస్ రావు, మార్క్ ఫెడ్ డీ.ఎం మహేష్ కుమార్ తదితరులు ఉన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాను ప్రారంభించిన రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**



ఇందల్వాయి మండలం వెంగల్ పాడ్, తాటితండా గ్రామాల్లో ఐకేపీ ఆధ్వర్య లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతి రెడ్డి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి మాట్లాడుతూ రైతులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం విక్రయించుకునేలా అన్ని సదుపాయాలు కల్పించాలని అధికారులు, సిబ్బం దికి సూచించారు. ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాత మహిళలకు పెద్దపీట వేస్తుందని, నిజామాబాద్ జిల్లాలో గత ధాన్యం కొనుగోలు ఐకెపి ఆధ్వర్యంలో 100 సెంటర్ ఇస్తే, ప్రస్తుతం 200 ధాన్యం కొనుగోలు ఐకెపి కేంద్రాలకు అప్పజెప్పిందని అన్నారు. గత ధాన్యం కొనుగోలు ఐకెపి మహిళలకు కోటి రూపాయల లాభం వచ్చిందని అన్నారు, 200 ఐకెపి సెంటర్ల వల్ల ఐకెపి మహిళలకు సుమారు రెండు కోట్ల లాభం వస్తుందని అంచనా వేశారు. సిఎం రేవంత్ రెడ్డి మహిళలను కోటీశ్వర్లుగా చేయడమే ప్రధాన ధ్యేయంగా పెట్టుకున్నారని అన్నారు. రైతులు ఇచ్చిన ధాన్యానికి రసీదు కచ్చితంగా ఇవ్వాలని అధికారులకు సూచించారు. ఎటువంటి అవకతవకలు జరగకూడదని ఐకెపి అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఇందల్వాయి మా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నవీన్ గౌడ్, చింతల కిషన్, లింగాపూర్ సంతోష్ రెడ్డి, రాయసింగ్, పరశురాం నాయక్, ఐకెపి సిబ్బంది, రైతులుపాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన ఎమ్మెల్యే

**సూర్య నిజాంసాగర్**



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంత రావు బుధవారం కలిశారు. హైదరాబాదులోని ముఖ్యమంత్రి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసినట్లు ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు నిజాంసాగర్ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏలే మల్లికార్జున్ ఉన్నారు.

## ఆర్టిఏ చెక్ పోస్ట్ ల ఎత్తివేత !

**సూర్య కామారెడ్డి**



రాష్ట్రంలో ప్రస్తుతం ఆర్టిఏ చెక్పోస్టుల మీద ఏసీబీ దాడులు చేస్తున్న సందర్భంలో రాష్ట్ర ప్రభుత్వం ఆర్టిఏ చెక్ పోస్ట్ లను ఎత్తివేస్తూ ఈరోజు కమీషనర్ తెలియజేశారు, ఈ సందర్భంగా రాష్ట్రంలోని అన్ని చెక్పోస్టులు ఎత్తివేస్తున్నట్లు కమిషనర్ ఆదేశాలు జారీ చేశారు , పొందుర్తిలోని చెక్ పోస్ట్ ను ఎత్తివేశారు.



## విఠలేశ్వరున్ని దర్శించుకున్న జిజియాబాయి బంధువులు

**సూర్య- నవీపేట్**

మరాఠా సామ్రాజ్యానికి రాజమాత అయిన ఛత్రపతి శివాజీ మాతృమూర్తి వీరమాత జిజియాబాయి బంధువులు బుధవారం మండలంలోని యంచ గ్రామ శివారు గుట్టపై వెలసిన విఠలేశ్వర స్వామి ఆలయాన్ని దర్శించుకొని పూజలు నిర్వహిం చారు. వీరు జిజియాబాయి జన్మించిన మహారాష్ట్రలోని బుల్దానా జిల్లా సింద్ ఖేడ్ రాజా గ్రామానికి చెందినవారు. ఉదయాన్నే విఠలేశ్వర ఆలయానికి చేరుకొని ఆలయాన్ని శుభ్రం చేసి స్వామివారికి అభిషేకం నిర్వహించారు. రాతి కట్టడంతో నిర్మించిన ఈ ఆలయాన్ని సందర్శించడం చాలా ఆనం దంగా ఉందని సంతోషం వ్యక్తం చేశారు. ఇలాంటి ఆలయమే మహారాష్ట్ర పండరిపూర్ కలదని అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. విఠలేశ్వర స్వామి వారిని దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. విఠలేశ్వర స్వామికి చెందిన ఒక పాదం ఇక్కడ ఉంటే మరో పాదం పండరిపూర్ లో కలగని మా పూర్వీకులు చేరుకున్నారని గుర్తు చేశారు.

## ఐకెపి ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

**సూర్య రెంజల్**

రైతులు పండించిన పంటలను ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలోనే విక్రయించుకోవాలని ఐకెపి ఎపిఎం మోహన్ అన్నారు. బుధవారం రెంజల్ మండలంలోని సాటాపూర్ గ్రామాలలో మహిళా సమైక్య సంఘాల ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు.రైతులు ప్రభుత్వం మద్దతు ధరకు ధాన్యాన్ని విక్రయించుకోవాలని, దళారులకు విక్రయించి రైతులు మోసాల బారిన పడవద్దు అని అన్నారు. వరి ధాన్యాన్ని ఏ గ్రేడు రకానికి మద్దతు ధరకు విక్రయించుకుంటే రైతులు లాభాలు వస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జావిద్, కిసాన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు ఎంఎల్ రాజు, కాంగ్రెస్ నాయకులు ఇంద్రారెడ్డి, నితిన్, గంగ్గారం, ఐకెపి సీసీలు కృష్ణ, భాస్కర్, శివకుమార్, శ్యామల, పోశెట్టి, మనీ, మన సంఘ సభ్యురాలు, రైతులు తదితరులు ఉన్నారు.



## సిద్ధిరామేశ్వర ఆలయాన్ని పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతా

(మొదటి పేజి తరువాయి)

టీటీడీ కల్యాణ మండపాన్ని నిర్మించానని, ప్రస్తుతం ఆలయ అభివృద్ధికి పది లక్షల రూపాయలు కేటాయిస్తున్నట్లు ఆయన ప్రకటించారు. నూతన పాలకవర్గ సభ్యులు స్వామివారి ఆశీస్సులతో ఆలయ అభివృద్ధికి కృషి చేయాలని, ఆలయాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు దేవాదాయ శాఖ మంత్రితో మాట్లాడి కోట్లాది రూపాయల నిధులు తీసుకువస్తానని హామీ ఇచ్చారు. అనంతరం పార్లమెంట్ సభ్యుడు సురేష్ కుమార్ షెట్కార్ మాట్లాడుతూ తాను గతంలో పార్లమెంట్ సభ్యుడిగా ఉన్నప్పుడు ఆలయ అభివృద్ధికి తన వంతుగా కృషి చేశానని, నూతన ఆలయ పునర్నిర్మాణ కమిటీ సభ్యులు ఆలయ అభివృద్ధి కోసం కృషి చేయాలని, తక్షణం ఆలయ అభివృద్ధి కోసం ఐదు లక్షల రూపాయలను అందజేస్తున్నట్లు ఆయన ప్రకటించారు.ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు కైలాస్ శ్రీనివాస రావు,గ్రంథాలయ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, పీసీసీ జనరల్ సెక్రెటరీ ఇంద్రకరణ్ రెడ్డి, యువజన కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు మహమ్మద్ ఇలియాస్, మాజీ డిసిసిబి చైర్మన్ ఎడ్ల రాజిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భీమ్ రెడ్డి,మార్కెట్ కమిటీ చైర్మన్ పాత రాజు, ఆలయ పునర్నిర్మాణ కమిటీ అధ్యక్షుడు లింబాద్రి, వైస్ చైర్మన్ అందే దయాకర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బల్యాల సుదర్శన్, నాయకులు నరసింహారెడ్డి, మహిపాల్ రెడ్డి, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు కుంట లింగారెడ్డి, ఎన్ఆర్ఐ సెల్ జిల్లా అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి,నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన రాష్ట్ర గిడ్డంగుల మేనేజింగ్ డైరెక్టర్.

(మొదటి పేజి తరువాయి)

కొనుగోలు కేంద్రంలో రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేయాలని ధాన్యం కొలుగోలు ప్రక్రియను వేగవంతంగా నిర్వహించాలని అన్నారు. అనంతరం ధాన్య కొలుగోలుకు సంబంధించిన రికార్డులను పరిశీలించారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం కాటాను నిర్వహించడం, రవాణా, అదేవిధంగా నగదు చెల్లింపులు సమయానికి చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని స్థానిక అధికారులకు ఆదేశించారు. ఆమె వెంట అదనపు కలెక్టర్ విక్టర్, సబ్ కలెక్టర్ కిరణ్మయి, జిల్లా డీఎస్ఓ వెంకటేశ్వర్లు, డీఆర్డిఏ పిడి సురేందర్, డి సి ఓ రామ్మోహన్, జిల్లా వ్యవసాయ అధికారి రమ్య, డి ఎం శ్రీకాంత్, ఏపీఎం శిరీష గ్రామ రైతులు తదితరులు ఉన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు త్వరగా నిర్మించుకునేల లబ్ధిదారులను ప్రోత్సహించాలి

(మొదటి పేజి తరువాయి)

ఆదేశించారు. తాడ్వాయి మండలం లో మొత్తం 441 ఇళ్లు మంజూరు కాగా మార్కవుట్ , వివిధ దశలో నిర్మాణ పనులు , స్లాబ్ లెవెల్, రూఫ్ లెవెల్ , బెస్మెట్ లెవెల్ లో నిర్మాణ పనులు జరుగుతున్నాయని తెలిపారు.. ఈ నిర్మాణ పనులు వేగంగా పూర్తిచేసే విధంగా అధికారులు చిత్తశుద్ధితో కృషి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పిడి.విజయపాల్ రెడ్డి, డి ఈ సుభాష్,ఎంపీడీవో సయ్యద్ సాజిద్ అలీ. తహసిల్దార్ శ్వేత. ఎంపీఓ సవిత రెడ్డి. ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులు , ప్రజలు పాల్గొన్నారు.



## చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు

**సూర్య నిజాంసాగర్**

దోంగ్లి మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో 7 షాది మూబారక్, 38 కళ్యాణ లక్ష్మి చెక్కులను జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు మండలంలోని లబ్దిదారులకు బుధవారం పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఆడ బిడ్డలకు అండగా ఉంటుందన్నారు. కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకాల ద్వారా ఆడబిడ్డల పెళ్లిళ్లకు ప్రభుత్వం సహకారం అందిస్తుందన్నారు. పేదింటి ఆడబిడ్డల కోసమే కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల అమలు కొనసాగుతుందన్నారు. ఆడపిల్లల పెళ్లిలకు మేమున్నామని భరోసా ఇస్తూ ప్రభుత్వం పేదింటి ఆడబిడ్డల కుటుంబాల్లో వెలుగులు నింపేందుకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలను ప్రభుత్వం అమలు చేస్తోందని తెలిపారు. ప్రజా ప్రభుత్వం మహిళలకు అన్ని రంగాల్లో అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నదని పేర్కొన్నారు.దేశంలో ఎక్కడా లేని విధంగా సన్న బియ్యం పథకాన్ని రాష్ట్రంలో అమలు చేయడం వల్ల పేదలు మూడు పూటలా కడుపు నిండా అన్నం తింటున్నారని, ప్రజలు సంతోషంగా ఉన్నారని ఆయన పేర్కొన్నారు. ఫ్రీ బస్సు పథకం వల్ల మహిళలు సంతోషంగా ఉన్నారు. అర్హత ఉన్న ప్రతి కుటుంబానికి ప్రభుత్వం ద్వారా వచ్చే సంక్షేమ ఫలాలు ఇంటికి చేరుతాయన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ప్రవీణ్ కుమార్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ సాయిబాబా, నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను
# సందర్శించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

-మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి -కష్టపడి చదివి పదవ తరగతి లో మంచి ఫలితాలు సాధించాలి

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

కామారెడ్డి జిల్లా తాడ్వాయి మండలం , నంది వాడ గ్రామంలోనీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ బుధవారం సందర్శించారు..ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ఆశిష్ సంఘ్వాన్ మాట్లాడుతూ 10 వ తరగతి విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత అయ్యేలా సన్నద్ధం చేయాలని పాఠశాల ప్రధానో పాధ్యాయులను ఆదేశించారు .అదేవిధంగా పాఠశాలలో విద్యార్థుల నమోదు పెంచేలా చూడాలని, ప్రత్యేక తరగతులు నిర్వహించి చదువులో వెనుకబడిన వారిని గుర్తించి వారికి ప్రత్యేక తరగతులు నిర్వహిం చాలని అన్నారు. 10 వ తరగతిలో ఎంత మంది విద్యార్థులు చదువుతున్నారని సిలబస్ ఎంత వరకు పూర్తయిందని , తదితర ప్రధానో పాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు.10 వ తరగతి విద్యార్థు ల చేత బోర్డు పై ఉన్న పదాలను చదివించారు. విద్యార్థులు అందరూ వార్షిక పరీక్షలకు సన్నద్ధం కావాలని 100% ఉత్తీర్ణత సాధించాలని, జిల్లాకు మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు. ఎండిఎం అనంతరం ఎండిఎం (మధ్యాహ్న భోజనం) ను పరిశీలించి మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలనీ, నాణ్యత ప్రమాణాలు పాటించి మంచి ఆహారం అందించాలని, వంట చేసేట ప్పుడు, వడ్డించేటప్పుడు శుభ్రత పాటించాలని అన్నారు.పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలని, అదే విధంగా స్లాబ్ పై పేరుకు పోయిన చెత్త ను ఎప్పటికప్పుడు శానిటేషన్ వర్కర్స్ చే శుభ్రం చేయించాలని పేర్కొన్నారు .కలెక్టర్ వెంట జిల్లా విద్యాశాఖ అధికారి రాజు, మండల విద్యాశాఖ అధికారి రామ స్వామి, ఎంఆర్ఓ శ్వేత ఎంపీడీవో సయ్యద్ సాజిద్ అలీ , ఎంపీ ఓ సవిత రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాలను వినియోగించుకోవాలి
### - ఏపీఎం మహేష్ కుమార్

**సూర్య- నవీపేట్**



మహిళా సమైక్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ను రైతులు వినియోగించుకొని మద్దతు ధర పొందాలని ఏపిఎం మహేష్ కుమార్ సూచించారు. మండలంలోని నాగేపూర్, యంచ, అభంగ పట్నం గ్రామాలలో ఐకెపి ఆధ్వర్యంలో ఆయన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను స్థానిక రైతులతో కలిసి బుధవారం ఏర్పాటు చేశారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ. రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన వరి ధాన్యా న్ని ఐకెపి ఆధ్వర్యంలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొను గోలు కేంద్రాలలోనే విక్రయించి మద్దతు ధర క్వింటాలు ఏ గ్రేడ్ రకానికి 2389, సాధారణ రకానికి 2369 రూపాయలు పొందాలని సూచించారు. వరి ధాన్యం యొక్క తేమ శాతం 17 ఉండే విధంగా రైతులు చూసుకోవా లని తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మండల వ్యా ప్తంగా వివిధ గ్రామాలలో ఐకెపి ఆధ్వర్యంలో 19 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ను ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిసి లు హాజీ, శ్రీని వాస్, ప్రవీణ. వివో లు సరిత, అరుణ, సోనీ, సుమలత. గ్రామ అధ్యక్షు రాలు లక్ష్మి, సరిత, వినోద తోపాటు ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## నరసింహ హెూమం

**సూర్య రాజంపేట**



మాచారెడ్డి మండలంలోని చుక్కాపూర్ అటవీ ప్రాంతంలో ఉన్న శ్రీ లక్ష్మీనరసి ంహస్వామి దేవస్థానంలో స్వాతి నక్షత్రం సందర్భంగా బుధవారం సుదర్శన నారసి ంహ హెూమం ఘనంగా నిర్వహించబ డింది. కామారెడ్డి, సిద్ది పేట, రాజన్న సిరిసిల్ల, నిజామాబాద్ జిల్లాల నుండి భక్తులు వచ్చి హెూమ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ వేడుకలో ఆలయ చైర్మన్ కమలాకర్ రెడ్డి, ఈవో ప్రభు రామ్ చంద్రం, ఆలయ అర్చకులు, సిబ్బంది మరియు భక్తులు పాల్గొని స్వామివారి ఆశీర్వాదాలు పొందారు.

## అట్టహాసంగా ఆలయ పునర్నిర్మాణ కమిటీ ప్రమాణ స్వీకారం

**సూర్య- బిక్కనూర్**



మండల కేంద్రంలోని సిద్ది రామేశ్వర ఆలయ పునర్నిర్మాణ కమిటీ ప్రమాణ స్వీకారం బుధవారం ఆలయ ఆవర ణలో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, పార్లమెంట్ సభ్యుడు సురేష్ కుమార్ షట్కార్ ల ఆధ్వర్యంలో నూతన పాలక వర్గ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. ఆలయ పునర్నిర్మాణ కమిటీ అధ్యక్షుడిగా తాటిపాముల లింబాద్రి, వైస్ చైర్మన్ గా అందె దయాకర్ రెడ్డి,డైరెక్టర్లుగా సింగారపు నర్సమ్మ, నీలా అంజయ్య,అనుగు అమృత,సామ సంతోష్ రెడ్డి,పెంజర్ల ఈశ్వర్ రెడ్డి, ముత్తన్న,ఒల్ల కిష్టయ్య,నాగర్తి రమేష్ రెడ్డి,గుడిసె నారాయణ, లింగ భాగ య్య,మోకాళ్ళ బాపురెడ్డి,చీకోటి ప్రభాకర్,అక్కు కార్తీక్ ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ చంద్రకాంత్ రెడ్డి,పీసీసీ జనరల్ సెక్రెటరీ ఇంద్రకరణ్ రెడ్డి, యువజన కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు మహమ్మద్ ఇలియాస్, మాజీ డిసిసిబి చైర్మన్ ఎడ్ల రాజిరెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భీమ్ రెడ్డి, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు కుంట లింగారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుదర్శన్,మహిళా అధ్యక్షురాలు రేఖా సుదర్శన్, మాజీ సర్పంచులు నరసింహారెడ్డి, మహిపాల్ రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు అన్ని గ్రామాల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, అధికారులు ఉన్నారు.

## కంటి వ్యాధుల పట్ల నిర్లక్ష్యం చేయకూడదు

**సూర్య- బిక్కనూర్**



ప్రతి ఒక్కరూ కంటి వ్యాధుల పట్ల నిర్లక్ష్యం చేయకూడదని, మండల నేత్ర వైద్యుడు రవీందర్ పటేల్ చెప్పారు. బుధవారం మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ ఆస్పత్రిలో నేత్ర పరీక్షలు నిర్వహిం చారు. ఈ సందర్భంగా అవసరం ఉన్నవారికి మందులు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ప్రతి ఆరు నెలలకు ఒకసారి కంటి పరీక్షలను చేయించుకోవాలని, నేత్రాలు ఆరోగ్యంగా ఉండాలంటే ఆకుకూరలు, బలమైన పోషక పదార్థాలు ఉన్న ఆహారాలు తినాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తీర్ణ అధికారి వెంకటరమణ, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## అయ్యప్ప భక్తులకు మెడికల్ కిట్ల అందజేత

**సూర్య,బీర్కూర్.**

బీర్కూరు మండల కేంద్రంలోని అయ్యప్ప భక్తులకు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మెడికల్ కిట్లను అందజేశారు. బీర్కూరు గ్రామం నుండి శబరిమలకు మహా పాదయాత్రగా బయలుదేరు స్వాములకు ఆరోగ్యం దృశ్య మాల ధారణ స్వాములకు మెడికల్ కిట్లను అందజేయడం జరిగిందని, ప్రతి సంవత్సరం పాదయాత్రగా బయలుదేరు స్వాములకు కిట్లను అందజేస్తామని లయన్స్ క్లబ్ అధ్యక్షుడు సీతలే రమేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రెజరర్ గాలయ్య, జోన్ చైర్మన్ సంతోష్, సీనియర్ లయన్స్ మేకలవిట్టల్, వీరయ్య, అయ్య ప్ప స్వాములు సుధాకర్ యాదవ్, రాజు, శేఖర్, శివ తదితరులు ఉన్నారు.



## ఐకెపి ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు

**సూర్య వేల్పూర్**



మోతే, రామన్నపేట, కోమన్ పల్లి, గ్రామాలలో ఐకెపి ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి నట్లు ఏపిఎం బత్తుల మాణిక్యం తెలిపారు. కొనుగోలు కేంద్రాల ద్వారా రైతులు గిట్టుబాటు ధర పొంది లాభదా యకంగా అమ్ముకోవచ్చని సూచించా రు. దాలరులకు అమ్మకుండా నేరుగా ప్రభుత్వానికి విక్రయించినట్లయితే మద్దతు ధర లభించి రైతుకు లాభదా యకంగా ఉంటుందన్నారు. రైతులు ధాన్యాన్ని తాలు తప్ప లేకుండా నాణ్య మైన ధాన్యాన్ని కొనుగోలు సెంటర్లకు తీసుకురావాలని సూచించారు. ప్రభు త్వం చివరి గింజ వరకు కొనుగోలు చేస్తుందని తెలియజేశారు. కావున ప్రతి ఒక్క రైతులు ఈ కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీసీలు మురళి ,సాయన్న, రాధ, సరళ ,లక్ష్మి ,మహిళా గ్రామ రైతులు మహిళా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## సొసైటీ ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రం ఏర్పాటు

**సూర్య వేల్పూర్**



మండలం అంక్సాపూర్ కుకునూరు గ్రామాలకు గాను సొసైటీ ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రా లను ఏర్పాటు చేశారు. ఇట్టి కొనుగోలు కేంద్రాన్ని పడగల్ గ్రామంలో తహసిల్దార్ శ్రీకాంత్ బుధవారం ప్రారం భించారు. రైతులు దళారులకు ధాన్యాన్ని అమ్ముకు ండా కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి మద్దతు ధర పొందవలసిందిగా తెలియజేశారు. తాలు లేకుండా ధాన్యాన్ని తీసుకురావాలని సూచించారు ఏ గ్రేడ్ ధాన్యానికి 2,389, ధర బి గ్రేడ్ ధాన్యానికి 2,369, ధర ఉంటుందని తెలియజేశారు. పడగల్ కోమన్ పల్లి గ్రామాలకు గాను ఐకెపి ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయనున్నట్లు రైతులు ఈ విషయాన్నిగమనించాల్సిందిగా తెలిపారు. రైతులు పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం ఎవరి గింజ వరకు కొనుగోలు చేస్తుందని రైతులు ఇట్టి విషయాన్ని గమనించాల్సిందిగా కోరారు.ఈ కార్యక్రమంలో సొసైటీ కార్యదర్శి మోహన్ సిబ్బంది రైతులు తదితరులు పాల్గొన్నారు.

## మండల MYF అధ్యక్షుడిగా నియామకం

**సూర్య రాజంపేట**



ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు ఆదేశాల మేరకు రాజంపేట మండలంలో మదన్ మోహన్ యూత్ ఫోర్స్ సమావేశం జరిగింది. ఇందులో ఎల్లారెడ్డి MYF అధ్యక్షుడు సంతోష్ నాయక్, రాజంపేట మండల MYF అధ్యక్షుడి గా కమ్మరి విజయ్‌ను నియమించారు. ఈ సందర్భంగా సంతోష్ నాయక్ మాట్లాడుతూ నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో యూత్ కమిటీలను బలో పేతం చేసి, ఎమ్మెల్యే మదన్ మోహన్ ఆశయాలను, ప్రజా సేవ సిద్ధాం తాన్ని ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. స్థానిక ఎన్నికల్లో బలమైన స్థానం సాధించాలని యువతను ప్రోత్సహించారు.

## మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ప్రారంభం

**సూర్య- బిక్కనూర్**



మండలంలోని అంతంపల్లి సింగిల్ విండో సొసైటీ కార్యాలయ ఆవరణలో బుధవారం సొసైటీ చైర్మన్ వలకొండ వెంకట్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొక్కజొన్న రైతులు దళారులకు అమ్మ కుండా ప్రభుత్వమే కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయ మన్నారు. మొక్కజొన్న క్వింటాల్ కు 24 వందల రూపాయల చొప్పున కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. సొసైటీ పరిధిలోని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మార్క్ ఫెడ్ అధికారి చందు, వ్యవసాయ అధికారి నరేందర్, క్లస్టర్ ఆఫీసర్ రమేష్, వ్యవసాయ విస్తీర్ణ అధికారి లిఖిత్ రెడ్డి, సొసైటీ సీఈఓ శ్రీనివాస్, సొసైటీ పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# సిసిఎస్ కానిస్టేబుల్ ప్రమోద్ కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే ధన్‌పాల్

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:** ఇటీవల హత్యకు గురైన సీసీఎస్ కానిస్టేబుల్ ప్రమోద్ కుటుంబాన్ని అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనా రాయణ పరామర్శించారు. ప్రమోద్ తల్లి, భార్య, కుటుంబ సభ్యులతో మాట్లాడి వారి పరిస్థితిని తెలుసుకు న్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ – "విధి నిర్వహణలో ప్రాణత్యాగం చేసిన ప్రమోద్ త్యాగం ఎప్పటికీ మరువలేము. ఆయన కుటుంబం ఒంటరిగా లేదని, ప్రభుత్వం, ప్రజలు వారితో ఉన్నారని" ధైర్యం చెప్పారు. ధన్‌పాల్ సూర్యనారాయణ వారి కుటుంబానికి ఆర్థికంగా, విద్యాపరంగా



సహాయం అందిస్తానని ప్రకటించారు. అలాగే ప్రమోద్ పిల్లలు పదో తరగతి వరకు చదువుకునే విద్యా ఖర్చులు తానె భరిస్తాను అని హామీ ఇచ్చారు. విధి నిర్వహణలో ఉన్న కానిస్టేబుల్ ని రౌడీషీటర్ రియాజ్ దారుణంగా హతమార్చడం తీవ్ర బాధను కలిగించిందని ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పోలీస్ శాఖ రౌడీ షీటర్ల పై కఠినమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. సిసిఎస్ కానిస్టేబుల్ ప్రమోద్ కుటుంబ పరామర్శలో బీజేపీ సీనియర్ నాయకులు లోక భూపతి రెడ్డి గారు, పెద్దోళ్ల గంగారెడ్డి గారు మరియు బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగోళ్ళ లక్ష్మి నారాయణ, బీజేపీ నాయకులు న్యాలం రాజు, శివ, ఆనంద్ రావు బీజేపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఇటీవల మరణించిన కాంగ్రెస్ నాయకుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే భూపతి రెడ్డి

**సూర్య ఇందూర్**



నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతి రెడ్డి గారు ఇందల్వాయి మండల పరిధిలోని పలు గ్రామాల్లో బుధవారం పర్యటించారు. ఇటీవల మృతి చెందిన కాంగ్రెస్ నాయకుల కుటుంబాలను ఆయన స్వయంగా పరామర్శించి సానుభూతి తెలిపారు. తిర్మన్ పల్లి గ్రామంలో సీనియర్ కాంగ్రెస్ నాయకురాలు, మాజీ ఎంపీటీసీ శ్రీమతి లక్ష్మీ గారి కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాపం వ్యక్తం చేశారు. అదేవిధంగా ఎల్లారెడ్డి పల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్త సతీష్ తండ్రి కాపర్త రాములు గారి మృతిపై ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. తదుపరి, ఇందల్వాయి మండలం మల్లాపూర్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ గంగాగౌడ్ మరణంతో ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అలాగే అదే గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త బాలయ్య మృతి చెందడంతో వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ఓదార్చారు. వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని ఎమ్మెల్యే భూపతి రెడ్డి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఇందల్వాయి మండల కాంగ్రెస్ అధ్యక్షులు నవీన్ గౌడ్, తిర్మన్ పల్లి మాజీ సర్పంచ్ చింతల కిషన్, నిజామాబాద్ రూరల్ యూత్ నాయకులు ఉమ్మాజీ నరేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సంతోష్ రెడ్డి, ఎల్లారెడ్డి పల్లి మాజీ సర్పంచ్ నరేష్, సీనియర్ నాయకులు మోహన్, యువ నాయకులు అతిష్, లోలం మాజీ సర్పంచ్ శ్రీనివాస్, మల్లాపూర్ మాజీ సర్పంచ్ ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## రుణాలపై అవగాహన కల్పిస్తున్న బ్యాంకు సిబ్బంది

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



రుణాల పై అవగాహన కల్పిస్తున్న బ్యాంక్ సిబ్బంది గృహ నిర్మాణాలపై బ్యాంక్ సిబ్బంది, అధికారుల ప్రచారం కామారెడ్డి జిల్లా సదాశివ నగర్ మండలం అడ్లూర్ ఎల్లారెడ్డి తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ఆధ్వర్యంలో బ్యాంక్ మేనేజర్ సంపత్ కుమార్ ఆధ్వర్యంలో ఆటోలపై బ్యాంక్ కల్పిస్తున్న సదుపాయాలపై ఆటోలకు స్టిక్కర్లు వేసి అవగాహన కల్పించారు. గృహ నిర్మాణలపై బ్యాంక్ అందజేస్తున్న తక్కువ వడ్డీ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా బ్యాంక్ మేనేజర్ సంపత్ కుమార్ మాట్లాడుతూ ప్రజలకు అత్యధిక తక్కువ వడ్డీ రేటు అందిస్తున్న ప్రభుత్వ రంగ బ్యాంక్ తెలంగాణ గ్రామీణ బ్యాంక్ అన్నారు. బంగారు అభరణాలపై సైతం తక్కువ వడ్డీకే రుణాలు అందజేస్తున్నట్లు ఆయన తెలిపారు. మరిన్ని వివరాలకు తెలంగాణ గ్రామీణ బ్యాంక్ అడ్లూరు ఎల్లారెడ్డి బ్రాంచ్ నందు సంప్రదించాలన్నారు. మండలంలోని పద్మజివాడి తెలంగాణ గ్రామీణ బ్యాంక్ శాఖ ఆధ్వర్యంలో మేనేజర్ అనూష ఆధ్వర్యంలో రుణాలపై అవగాహన కల్పించారు.

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పురోగతిపై అధికారులతో సమీక్ష

**- జిల్లా కలెక్టర్ ఆశీష్ సంఘ్వాన్**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనుల పురోగతి పై బుధవారం సాయంత్రం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వా న్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటి నిర్మాణ దశను జిపి ల వారిగా అధికారులను అడిగి తెలుసుకొని గడువులోగా వివిధ దశలో ఉన్న నిర్మాణ పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వం కల్పిస్తున్న గృహాలు సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వం గృహ నిర్మాణంపై ప్రత్యేక దృష్టి సారించిందని, ప్రతి లబ్ధిదారుడు స్వంత గృహం కలగటం ప్రభుత్వం ప్రధాన లక్ష్యమన్నారు. ఎక్కడైనా సాంకేతిక లేదా పరిపాలనా ఇబ్బందులు ఉంటే వెంటనే తెలియజేయాలనీ సూచించారు. నాణ్యత ప్రమాణాలను ఖచ్చితంగా పాటించాలని, ఇళ్ల నిర్మాణంలో ఉన్న అడ్డంకులను గుర్తించి, వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే లబ్ధిదారులకు అవసరమైన మౌలిక వసతులు అందుబాటులోకి తెచ్చేందుకు జిల్లా యంత్రాంగం సమిష్టిగా పని చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీ శరభేశ్వర శివాలయము విగ్రహ ప్రతిష్ఠాపన ఉత్సవాలు ప్రారంభం

**సూర్య కామారెడ్డి టౌన్**




కామారెడ్డి మండలంలోని నరసనపల్లి గ్రామంలో బుధవారం రోజున నూతన శ్రీ శరభేశ్వర శివాలయం విగ్రహ ప్రతిష్టాపన మహొాత్సవాలు అంగరంగ వైభవంగా ప్రజల మధ్య ఆలయ కమిటీ సభ్యుల మధ్య భక్తిశ్రద్ధలతో ప్రారంభించారు. బుధవారం 22 తారీకు నుండి శుక్రవారం 24 తేదీ వరకు ఈ కార్యక్రమాలు కొనసాగుతాయని శుక్రవారం రోజున పూర్తిగా విగ్రహ ప్రతి ష్టాపన చేసి అన్నదాన కార్యక్రమం ఉంటుందని ఆలయ సభ్యులు తెలియ జేశారు, ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు భక్తులు మరియు గ్రామ ప్రజలు అధిక మొత్తంలో పాల్గొని శివాలయం ప్రతిష్టాపనలో కార్యక్రమంలో సేవ పాత్రలయ్యారు.

## తక్షణమే ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలి

**సూర్య కామారెడ్డి టౌన్**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కాలేజీ రియంబర్స్మెంట్ విద్యార్థుల స్కాలర్షిప్ తక్షణమే విడుదల చేయాలి , కాలేజీల ఫీజులు విడుదల చేయని యెడల కాలేజీ విద్యార్థుల తో కాలేజీ యజమాన్యంతో కలిసి ధర్నాలు చేస్తాం మరియు మంత్రుల అడ్డుకుంటాం ఇట్టి విషయంపై ప్రభుత్వం ప్రభుత్వం విజిలెన్స్ దాడులు చేయడం మానుకోవాలి లేనిపక్షంలో తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో విద్యార్థులు యజమాన్యంతో కలిసి ధర్నాలు రాస్తారోకోలు చేసి మంత్రులను అడ్డుకుంటాం బాజా లలిత హెచ్చరించారు.

## రైతుల సమస్యలు పరిష్కరించండి

**సూర్య- నవీపేట్**



వరదల వల్ల పంటలు నష్టపోయిన రైతుల సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో తాహాసిల్దార్ వెంకటరమణకు బుధవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు దేవేందర్ సింగ్ మాట్లాడుతూ. వరదల వల్ల నష్టపోయిన రైతులకు ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించకుండా జాప్యం చేస్తుందని. మహారాష్ట్రలో రైతులకు చెల్లించిన విధంగా ఇక్కడ కూడా చెల్లించాలని డిమాండ్ చేశారు. తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయాలని, ధాన్యం తడవకుండా టార్పలిన్ అందించాలని సూచించారు. సన్న రకం ధాన్యానికి 5 వందల రూపాయల బోనస్ చెల్లించాలని కోరినా రు. కొనుగోలు కేంద్రాల వద్ద మౌలిక సౌకర్యాలు కల్పించాలని అన్నారు. అదనపు తరుగు కు పాల్పడిన రైస్ మిల్లుల పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం మండల అధ్యక్షులు ఓడ్డెన్న, ఉపాధ్యక్షులు గంగాధర్ పాల్గొన్నారు.

## ప్రమాదాలు జరగక ముందే చర్యలు తీసుకోండి

**సూర్య- నవీపేట్**



గ్రామ దేవతల ఆలయం వద్ద ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ ను ప్రమాదాలు చోటు చేసుకోక ముందే మరో చోటికి మార్చాలని గ్రామస్తులు విద్యుత్ శాఖ అధికారులను కోరుతున్నారు. మండలంలోని మహంతం గ్రామ శివారు గ్రామదేవతల ఆలయం వద్ద భూమిని అనుకొని రోడ్డు పక్కనే ప్రమాదకరంగా మారిన విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ వల్ల ఆలయానికి వచ్చే భక్తులు, ముఖ్యంగా చిన్నపిల్లలు, పశువులకు సైతం ప్రమాదం పొంచి ఉన్నదని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఎలాంటి ప్రమాదాలు చోటు చేసుకోక ముందే విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ ను ఇక్కడి నుండి వేరే చోటికి మార్చేందుకు విద్యుత్ శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు రాములు శ్రీనివాస్ నీరుడు భూషణ్ పాల్గొన్నారు.

## ఆలయ కమిటీ సభ్యులకు సన్మానం

**సూర్య- బిక్కనూర్**



మండల కేంద్ర శివారులోని దక్షిణ కాశీగా పిలవబడే శ్రీ సిద్ధిరామేశ్వర ఆలయ పునర్నిర్మాణ కమిటీ అధ్యక్షుడిగా ఎన్నికైన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు తాటిపాముల లింబాద్రిని, జిల్లా సర్పంచుల ఫోరం మాజీ సెక్రటరీ, మండలంలోని ఇసన్నపల్లి గ్రామ మాజీ సర్పంచ్ గుడిసె రాములు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పవిత్రమైన ఆలయానికి సేవలు చేసుకునే అవకాశం కల్పించిన ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ కి, పార్లమెంట్ సభ్యుడు సురేష్ హెట్కర్ కు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. అలాగే గ్రామానికి చెందిన గుడిసె నారాయణ ఆలయ కమిటీ డైరెక్టర్ గా నియమితులు కావడం పట్ల శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు తిరుమల్ స్వామి, యాదగౌడ్, గ్రామ నాయకులు పాల్గొన్నారు

## వాహనదారులు తప్పనిసరిగా నిబంధనలు పాటించాలి

**- ఎస్సై మహేందర్**

**సూర్య.బీర్కూర్**



బీర్కూరు మండల కేంద్రంలోని బీర్కూర్, భరంగేడిగి రహదారిపై బుధవారం పోలీసులు తనిఖీలు చేపట్టారు. వారు మాట్లాడుతూ వాహనదారులు వాహనానికి సంబంధించినటువంటి పత్రాలను ప్రతి ఒక్కరూ దగ్గర ఉంచుకోవాలని, తప్పనిసరిగా హెల్మెట్ ధరించి ద్విచక్ర వాహనం నడపాలని, లేనియెడల కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. నిబంధనలు పాటించని 20 మంది వాహనదారులకు జరిమానా విధించడం జరిగిందని తెలిపారు. స్థానిక పోలీసులు లక్ష్మణ్ సింగ్, శ్రీనివాస్ తదితర సిబ్బంది ఉన్నారు.

# ప్రియుడితో కలిసి భర్తను హతమార్చిన భార్య..!

## - అరెస్టు రిమాండ్ - జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర

**సూర్య కామారెడ్డి జిల్లాప్రతినిధి**

కామారెడ్డి జిల్లాలో ప్రియుడితో కలిసి భర్తను హతమార్చినఘటన కామారెడ్డి జిల్లాలో చోటు చేసుకుంది. తాజాగా ఋ హత్యకు సంబంధించిన వివరాలను విలేకర్ల సమావేశంలో ఎస్పీ రాజేష్ చంద్ర వెల్లడించారు. ఈనెల 16న గాంధారి శివారులోని చద్మల్ రోడ్డులో గుర్తు తెలియని మృతదేహం ఉందని పంచాయతీ కార్యదర్శి నాగరాజు పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకొని విచారణ చేపట్టారు. అయితే నేరెల్ కి చెందిన ఓ యువకుడు ఇచ్చిన సమాచారంతో పోలీసులు సీసీ కెమెరాల ద్వారా నిందితులను గుర్తించారు. మేడ్చల్ మల్కాజ్ గిరికి చెందిన నరేష్, నవనీత దంపతులు. వీరు కూలీ పనులు చేసుకుంటూ జీవిస్తున్నారు. ఇలా పని చేసుకునే క్రమంలోనే ఆంజనేయులు అనే వ్యక్తితో నవనీతకు




పరిచయం ఏర్పడింది. సంబంధానికి దారి తీసింది. పరిచయం కాస్త అక్రమ సంబంధానికి దారి తీసింది.ఈ క్రమంలోనే ఓ రోజు బడాప హాడ్ దర్గా వద్దకు వెళ్లామని ముగ్గురు కలిసి రెండు బైకులపై వెళ్లారు. అక్కడ ఇద్దరూ క్లోజ్ గా ఉండటం గమనించిన నరేష్.. భార్య నవనీతను వేధించడం ప్రారంభించాడు. దీంతో నరేష్ అడ్డుతొలగించుకునేందుకు మరోసారి బడాపహాడ్ వెళ్లామని బయలుదేరారు. తిరిగి గాంధారికి చేరుకోగానే వైన్ షాపులో మద్యం తీసుకొని చద్మల్ రోడ్డులో నరేష్ కు ఫుల్ గా తాపించారు. మద్యం మత్తులో ఉన్న నరేష్ ను కిందికి తోసేసి ఛాతిపై దాడి చేసి హత్య చేశారు. మృతదేహాన్ని గుర్తు పట్టకుండా ఉండేందుకు పెట్రోల్ బంక్ లో పెట్రోల్ తీసుకొచ్చి కాల్చి కాలువలో పడేసి వెళ్లిపోయారు. సీసీ కెమెరాల ఆధారంగా నిందితులను గుర్తించిన పోలీసులు హైదరాబాద్ లో వీరిద్దరినీ అరెస్ట్ చేశారు. వీరి వద్ద నుంచి బైక్, మొబైల్ స్వాధీనం చేసుకొని రిమాండ్ కు తరలించినట్టు ఎస్పీ వెల్లడించారు. ఈ కేసులో కీలక సమాచారం అందించిన నేరెల్ యువకుడితో పాటు కేసును ఛేదించిన పోలీసులను ఎస్పీ అభినందించారు.

## కొనుగోలు కేంద్రన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

**సూర్య మాక్లూర్**



మండలంలోని గుంజిలి గ్రామంలో వరి కొనుగోలు కేంద్రన్ని ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి బుధవారం ప్రారంభించడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి మాట్లాడుతూ రైతులు కొనుగోలు కేంద్రాలను వినియోగించుకోవాలని,దళారులను నమ్మి మోసపోవద్దన్ని రైతులకు తెలిపారు.అనంతరం గ్రామంలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించారు.ఇండ్లు లేని నిరుపేదలు ఇండ్లు నిర్మించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షురాలు మదరి మమత,మాజీ వైస్ ఎంపీపీ అడెందర్,మాజీ సర్పంచ్ శేఖర్, నాయకులు సత్యనారాయణ,రాజేందర్,సుమన్,తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక డంపులు సీజ్

**సూర్య,భీమ్‌గల్**



భీమ్‌గల్ పట్టణ కేంద్రంలోని బెజ్జోర బై పాస్ రోడ్డులో ఎటువంటి వే బిల్లు లేకుండా అక్రమంగా నిల్వ ఉంచిన ఇసుకను తహసీల్దార్ షబ్బీర్ ఆధ్వర్యం లో సీజ్ చేశారు. బుధవారం రోజు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఇసుక సరఫరా చెయ్యడానికి మండల తహసీల్దార్ పర్మిషన్ ఇచ్చారు కానీ అధికారులు రాకముందే కొందరు అక్రమంగా ఇసుక రవాణా చేశారని పలువురు అధికారుల దృష్టికి తీసుకొ చ్చారు దీంతో రంగంలో దిగిన అధికారులు పలు ఇసుక డంపులను పరిశీలించి, వే బిల్లు లేకుండా డంపు చేసిన ఇసుక నీ అధికారులు సీజ్ చేశారు.ఈ సందర్భంగా మండల తహసీల్దార్ మాట్లాడుతూ అనుమతి లేకుండా అక్రమంగా ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎస్సై కె.సందీప్, ఆర్ ఐ మల్లేష్, రెవిన్యూ అధికారులు పాల్గొన్నారు.

## కంటి వ్యాధుల పట్ల నిర్లక్ష్యం చేయకూడదు

**సూర్య- బిక్కనూర్**

ప్రతి ఒక్కరూ కంటి వ్యాధుల పట్ల నిర్లక్ష్యం చేయకూడదని, మండల నేత్ర వైద్యుడు రవీందర్ పటేల్ చెప్పారు. బుధవారం మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ ఆస్పత్రిలో నేత్ర పరీక్షలు నిర్వహిం చారు. ఈ సందర్భంగా అవసరం ఉన్నవారికి మందులు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ప్రతి ఆరు నెలలకు ఒకసారి కంటి పరీక్షలను చేయించుకోవాలని, నేత్రాలు ఆరోగ్యంగా ఉండాలంటే ఆకుకూరలు, బలమైన పోషక పదార్థాలు ఉన్న ఆహారాలు తినాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తీర్ణ అధికారి వెంకటరమణ, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## సొంత ఊరిలో మురికి కాలువలు నిర్మించని మాజీ ఎమ్మెల్యే,అభివృద్ధి చేస్తున్న ప్రస్తుత ఎమ్మెల్యే పై విమర్శలా

**సూర్య,లింగంపేట్**



సొంత ఊరిలో మురికి కాలువలు నిర్మించలేని ఎమ్మెల్యే జాజాల సురేందర్ ,ఎల్లారెడ్డి నియోజకవర్గాన్ని అభివృద్ధి పతంలో నడిపిస్తున్న ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు పై విమర్శలు చేయడం విడ్డూరమని లింగంపేట్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బుర్ర నారగౌడ్ అన్నారు. ఆయన బుధవారం లింగంపేట్ మండలంలోని లింగంపల్లి ఖుర్ధు ప్రాంతంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు.గతంలో కాంగ్రెస్ పార్టీ టికెట్ పై భారీ మెజారిటీతో గెలిచిన జాజాల సురేందర్ అభివృద్ధి కోసమే టిఆర్ఎస్ లో చేరుతున్నట్లు ప్రకటించి తన సొంత గ్రామమైన నల్లమడుగు లో మురికి కాలువలు నిర్మించలేక అసమర్థ పాలన అందించిన ఎమ్మెల్యే సురేందర్ అన్నాడు.గత ప్రభుత్వం పది సంవత్సరాలు అధికారంలో ఉండి చేయని అభివృద్ధి,కేవలం ఒక సంవత్సరంలో అభివృద్ధి చేసి చూపించిన ఘనత ప్రస్తుత ఎమ్మెల్యే మదన్మోహన్ రావ్ దని పేర్కొన్నారు. lనియోజక వర్గంలోని ప్రతి గ్రామంలోని వీధి వీధిలో సిసి రోడ్లు వేయించిన గొప్పతనం మదన్ మోహన్ రావుదన్నారు.లింగంపేట్ మండల కేంద్రంలో కోటి యాభై లక్షలు వెచ్చించి సిసి రోడ్లు వేయించాడని తెలిపారు.నీటీ పారుదల శాఖ ఆధీనంలో ఉన్నటువంటి మురికి కాలువ నిర్మాణం కోసం సుమారు 50 లక్షల ప్రత్యేక నిధుల ద్వారా మంజూరు చేయించి యుద్ధ ప్రాతిపది కన పనులు చేయించాడన్నారు. పోలీస్ స్టేషన్ నుండి పోస్ట్ ఆఫీస్ వరకు కోటి రూపాయల నిధులతో సిసి రోడ్డు వేయించింది ప్రస్తుత ఎమ్మెల్యే మదన్మోహన్ అన్నారు.అంతేకాకుండా నియోజకవర్గంలోని మరెన్నో అభివృద్ధి పనులు చేపట్టారని గుర్తు చేశారు. అలాంటి ఎమ్మెల్యే పై విమర్శలు చేస్తే ఊరుకోమన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వాహబ్,సుదర్శన్ గౌడ్బ్, నగేష్, సుప్పాల రాజు,నాతి సుదర్శన్ గౌడ్, బైరయ్య, మాలకమ్మరి సిద్ధు,హర్షత్ మహేష్ గౌడ్,సతీష్, శివలాల్,రమేష్,తదితరులు పాల్గొన్నారు.

## మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ప్రారంభం

**సూర్య- బిక్కనూర్**

మండలంలోని అంతంపల్లి సింగిల్ విండో సొసైటీ కార్యాలయ ఆవరణలో బుధవారం సొసైటీ చైర్మన్ వలకొండ వెంకట్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొక్కజొన్న రైతులు దళారులకు అమ్మకుండా ప్రభుత్వమే కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. మొక్కజొన్న క్వింటాల్ కు 24 వందల రూపాయల చొప్పున కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. సొసైటీ పరిధిలోని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మార్క్ ఫెడ్ అధికారి చందు, వ్యవసాయ అధికారి నరేందర్, క్లస్టర్ ఆఫీసర్ రమేష్, వ్యవసాయ విస్తీర్ణ అధికారి లిఖిత్ రెడ్డి, సొసైటీ సీఈఓ శ్రీనివాస్, సొసైటీ పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## పాఠశాలకు స్వచ్ఛ హరిత విద్యాలయ 5 స్టార్ రేటింగ్

**సూర్య కమ్మర్‌పల్లి**



మండలంలోని కోనాపూర్ ప్రభుత్వ పాఠశాల స్వచ్ఛ హరిత విద్యాలయ 5 స్టార్ రేటింగ్ కు ఎంపిక అయినట్లు బుధవారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు చౌడారపు రాంప్రసాద్ తెలిపారు.సురక్షితమైన తాగునీరు, వాన నీటి సంరక్షణ పథకం,మరుగుదొడ్లు,పరిశుభ్రత వినియోగం,మధ్యన భోజన పథకం నిర్వహణలో పరిశుభ్రత పాటించడం,పాఠశాల పరిసరాల పరిశుభ్రత,ప్లాస్టిక్ వినియోగం తగ్గింపు, పాఠశాలలో కిచెన్ గార్డెన్ ఏర్పాటు, పాఠశాల ఎకో క్లబ్ ఏర్పాటు, కంపోస్ట్ ఎరువు తయారీ మొదలైన అంశాలను పరిగణనలోకి తీసుకొని ఆన్లైన్ ప్రశ్నావళి ద్వారా ఎంపిక చేశారు. 125 మార్కులకు గాను కోనాపూర్ పాఠశాలకు 115 మార్కులు రావడంతో 5 స్టార్ రేటింగ్ కు ఎంపికైనట్లు తెలిపారు.5 స్టార్ రేటింగ్ అందరి ఉపాధ్యాయుల కృషివల్లే సాధ్యమైందని అన్నారు. పాఠశాల ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలిపారు.

## మద్యం దుకాణాలకు 1449 దరఖాస్తులు వచ్చాయి

### - ఎక్సైజ్ అధికారి బి. హనుమంతరావు

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

ఇప్పటి వరకు అనగా బుధవారం, మద్యం షాప్ ల దారాఖాస్తుల ప్రక్రియ 2025-2027 సంవత్సరానికి మద్యం దుకాణాలకు మొత్తం (1449) దరఖాస్తులు రావడం జరిగింది.కామారెడ్డి స్టేషన్ ఫరిది లో మొత్తం 15వైన్ షాప్లకు గాను 450దరఖాస్తులు వచ్చాయి.దోమకొండ స్టేషన్ పరిధిలో మొత్తం8 వైన్ షాప్లకు 307దరఖాస్తులు వచ్చాయి.ఎల్లారెడ్డి స్టేషన్ పరిధిలో మొత్తం 07 వైన్ షాప్లకు 226దరఖాస్తులు వచ్చాయి.బాన్సువాడ స్టేషన్ పరిధిలో మొత్తం 09వైన్ షాప్లకు గాను 245దరఖాస్తులు వచ్చాయి.బీచుకుందా స్టేషన్ పరిధిలో మొత్తం 10వైన్ షాప్లకు గాను 221దరఖాస్తులు వచ్చాయి.ఈ రోజు వరకు కామారెడ్డి జిల్లాలో 49వైన్ షాప్ లకు 1449దరఖాస్తులు వచ్చాయిదరఖాస్తుదారులు రేపు అనగా తేదీ 23-10-2025 సాయంత్రం వరకు దరఖాస్తు చేసుకునే వీలుకలదు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో వేగం పెంచాలి

### -ఎంపీడీవో నరేష్

**సూర్య,లింగంపేట్**



ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో వేగం పెంచాలని లింగంపేట్ ఎంపీడీవో నరేష్ ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు సూచిం చారు.ఆయన బుధవారం లింగంపేట్ మండలంలోని రాంపల్లి స్కూల్ తండాను సందర్శించి ఇండ్లు మంజూరైన నలుగురు లబ్ధిదారులకు మార్కెట్ ఇచ్చి భూమి పూజ చేశారు.అనంతరం జగదాంబ తాండను సందర్శించి తండాలో ఇండ్లు మంజూరై కట్టుకొని లబ్ధిదారులకు అవగా హన కల్పించడంతో ఇండ్లు కట్టుకోవడానికి లబ్ధిదారులు ముందుకు వచ్చారన్నారు.మండలంలోని వివిధ గ్రామాల్లో ఇండ్లు మంజూరై కట్టుకొని లబ్ధిదారులు ఇండ్లు నిర్మించుకొని ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.వీరి వెంట ఎంపీఓ మలహరి,తాండ పంచాయతీ కార్యదర్శి,తాండ మాజీ సర్పంచ్ పరుశురాం,ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు,తాండ వాసులు పాల్గొన్నారు.

## నరసింహ హెూమం

**సూర్య రాజంపేట**

మాచారెడ్డి మండలంలోని చుక్కాపూర్ అటవీ ప్రాంతంలో ఉన్న శ్రీ లక్ష్మీనరసి ంహస్వామి దేవస్థానంలో స్వాతి నక్షత్రం సందర్భంగా బుధవారం సుదర్శన నారసి ంహ హెూమం ఘనంగా నిర్వహించబ డింది. కామారెడ్డి, సిద్ది పేట, రాజన్న సిరిసిల్ల, నిజామాబాద్ జిల్లాల నుండి భక్తులు వచ్చి హెూమ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ వేడుకలో ఆలయ చైర్మన్ కమలాకర్ రెడ్డి, ఈవో ప్రభు రామ్ చంద్రం, ఆలయ అర్చకులు, సిబ్బంది మరియు భక్తులు పాల్గొని స్వామివారి ఆశీర్వాదాలు పొందారు.